| మత్తయి సువార్త 18వ అధ్యాయము | | Matthew Chapter 18 |
|---|---|---|
| ఆ కాలమున శిష్యులు యేసునొద్దకు వచ్చి పరలోకరాజ్యములో ఎవడు గొప్పవాడని అడుగగా, | 1 | **At the same time came the disciples unto Jesus, saying, Who is the greatest in the kingdom of heaven?** Mark 9:34, Luke 9:46, 22:24 |
| ఆయన ఒక చిన్న బిడ్డను తన యొద్దకు పిలిచి వారి మధ్యను నిలువ బెట్టి, | 2 | **And Jesus called a little child unto him, and set him in the midst of them,** |
| “మీరు మార్పు నొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపలేరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. | 3 | **And said,** ***Verily I say unto you, Except ye be converted, and become as little children, ye shall not enter into the kingdom of heaven.*** Psa 131:2, Matt 19:14, Mark 10:14, Luke 18:16, 1st Cor 14:20, 1st Pet 2:2 |
| కాగా ఈ బిడ్డ వలె తన్ను తాను తగ్గించుకొను వాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు. | 4 | ***Whosoever therefore shall humble himself as this little child, the same is greatest in the kingdom of heaven.*** Matt 20:27 |
| మరియు ఈలాటి యొక బిడ్డను నా పేరట చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును. | 5 | ***And whoso shall receive one such little child in my name receiveth me.*** Matt 10:42, Mark 9:41 Hebrews 6:10 |
| నా యందు విశ్వాసముంచు ఈచిన్నవారిలో ఒకనిని అభ్యంతర పరచు వాడెవడో వాడు మెడకు పెద్ద తిరుగటి రాయి కట్టబడిన వాడై, మిక్కిలి లోతైన సముద్రములో ముంచి వేయబడుట వానికి మేలు. | 6 | ***But whoso shall offend one of these little ones which believe in me, it were better for him that a millstone were hanged about his neck, and that he were drowned in the depth of the sea.*** |
| “అభ్యంతరముల వలన లోకమునకు శ్రమ. అభ్యంతరములు రాక తప్పవు గాని ఎవని వలన అభ్యంతరము వచ్చునో ఆమనుష్యునికి శ్రమ. | 7 | ***Woe unto the world because of offences! for it must needs be that offences come; but woe to that man by whom the offence cometh!*** Luke 17:1, 1st Cor 11:19 Matt 26:24 |
| కాగా నీ చేయియైనను నీ పాదమైననునిన్ను అభ్యంతర పరచిన యెడల దానిని నరికి నీ యొద్దనుండి పారవేయుము. రెండు చేతులును రెండు పాదములు కలిగి నిత్యాగ్నిలో పడవేయబడుట కంటె కుంటి వాడివిగానో అంగహీనుడవు గానో జీవములో ప్రవేశించుట నీకు మంచిది. | 8 | ***Wherefore if thy hand or thy foot offend thee, cut them off, and cast them from thee: it is better for thee to enter into life halt or maimed, rather than having two hands or two feet to be cast into everlasting fire.*** |
| నీ కన్ను నిన్ను అభ్యంతర పరచిన యెడల దాని పెరికి నీ వద్ద నుండి పారవేయుము. రెండు కన్నులు కలిగి అగ్ని గల నరకములో పారవేయ బడుట కంటె ఒక కన్ను కలిగి జీవములో ప్రవేశించుట నీకు మేలు. | 9 | ***And if thine eye offend thee, pluck it out, and cast it from thee: it is better for thee to enter into life with one eye, rather than having two eyes to be cast into hell fire.*** Matt 5:22, 29, 30, 10:28, 23:15, 33 Mark 9:43 Luke 12:5 James 3:6 |
| ఈ చిన్నవారిలో ఒకనినైన తృణీకరింపకుండా చూచుకొనుడి. వీరి దూతలు పరలోక మందున్న నా తండ్రి ముఖమును ఎల్లప్పుడు పరలోక మందు చూచుచుందురని మీతో చెప్పుచున్నాను | 10 | ***Take heed that ye despise not one of these little ones; for I say unto you, That in heaven their angels do always behold the face of my Father which is in heaven.*** Psa 34:7, Heb 1:14 Luke 1:19 |
| కాగా నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను. | 11 | ***For the Son of man is come to save that which was lost.*** Matt 9:13, Luke 19:10, Rom 5:8, 1st Tim 1:15, 1st John 3:5 |
| మీకేమి తోచును? ఒక మనుష్యునికి నూరుగొఱ్ఱెలుండగా, వాటిలో నొకటి తప్పిపోయిన యెడల, తొంబది తొమ్మిదింటిని కొండల మీద విడచి వెళ్లి తప్పిపోయిన దానిని వెదకడా? | 12 | ***How think ye? if a man have an hundred sheep, and one of them be gone astray, doth he not leave the ninety and nine, and goeth into the mountains, and seeketh that which is gone astray?*** Luke 15:4 |
| వాడు దాని కనుగొనినయెడల తొంబది తొమ్మిది గొఱ్ఱెలను గూర్చి సంతోషించునంత కంటె దానిని గూర్చి ఎక్కువగా సంతోషించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. | 13 | ***And if so be that he find it, verily I say unto you, he rejoiceth more of that sheep, than of the ninety nine which went not astray*** |
| ఆలాగుననే ఈ చిన్నవారిలో ఒకడైనను నశించుట పరలోకమందున్న మీ తండ్రి చిత్తము కాదు. | 14 | ***Even so it is not the will of your Father which is in heaven, that one of these little ones should perish.*** |
| నీ సహోదరుడు నీయెడల తప్పిదము చేసిన యెడల నీవు పోయి నీవును అతడును ఒంటరిగా నున్నప్పుడు అతనిని గద్దించుము. అతడు నీ మాట వినిన యెడల నీవతనిని సంపాదించు కొంటివి. | 15 | ***Moreover if thy brother shall trespass against thee, go and tell him his fault between thee and him alone: if he shall hear thee, thou hast gained thy brother.*** Lev 19:17, Luke 17:3 James 5:20, 1st Peter 3:1 |

| | | |
|---|---|---|
| అతడు వినని యెడల ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరిద్దరిని వెంటబెట్టుకొని అతని యొద్దకు పొమ్ము. | **16** | ***But if he will not hear thee, then take with thee one or two more, <u>that in the mouth of two or three witnesses every word may be established.</u>*** **Deut 19:15, John 8:17, 2nd Cor 13:1, 1st Tim 5:19** |
| అతడు వారి మాటయు వినని యెడల ఆ సంగతి సంఘమునకు తెలియ జెప్పుము. అతడు సంఘపు మాటయు వినని యెడల అతనిని నీకు అన్యుని గాను సుంకరి గాను ఎంచుకొనుము. | **17** | ***And if he shall neglect to hear them, tell it unto the church: but if he neglect to hear the church, let him be unto thee as an heathen man and a publican.*** **1st Tim 5:20 Rom 16:17, 1st Cor 5:9, 2nd John 10** |
| మీరు భూమి మీద వేటిని బంధింతురో అవి పరలోకమందును బంధింప బడును. భూమి మీద మీరు వేటిని విప్పుదురో అవి పరలోకమందును విప్పబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. | **18** | ***Verily I say unto you, Whatsoever ye shall bind on earth shall be bound in heaven: and whatsoever ye shall loose on earth shall be loosed in heaven.*** **Matt 16:19, John 20:23** |
| . మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేని గూర్చియైనను భూమిమీద ఏకీభవించిన యెడల అది పరలోకమందున్న నా తండ్రి వలన వారికి దొరకునని మీతో చెప్పుచున్నాను. | **19** | ***Again I say unto you, That if two of you shall agree on earth as touching any thing that they shall ask, it shall be done for them of my Father which is in heaven.*** **James 5:16, 1st John 3:22** |
| ఏలయనగా ఎక్కడ యిద్దరు ముగ్గురు నా నామమందు కూడి యుందురో అక్కడ నేను వారి మధ్య నుండెదను" అని చెప్పెను. | **20** | ***For where two or three are gathered together in my name, there am I in the midst of them.*** **Ezek 48:35, Zech 2:5, Matt 28:20** |
| ఆ సమయమున పేతురు ఆయన యొద్దకు వచ్చి – "ప్రభువా, నా సహోదరుడెవరైన నా యెడల తప్పిదము చేసిన యెడల నేనెన్ని మారులతనిని క్షమించవలెను? యేడు మారులా?" అని అడుగగా, | **21** | Then came Peter to him, and said, Lord, how oft shall my brother sin against me, and I forgive him? till **seven** times **Luke 17:4** |
| అందుకు యేసు – "ఏడు మారులు మట్టుకే గాదు డెబ్బదిఏడు మార్లు అయినా క్షమించవలెను. | **22** | Jesus saith unto him, ***I say not unto thee, Until seven times: but, Until seventy times seven.*** **Col 3:13** |
| కావున పరలోక రాజ్యము తన దాసుల యొద్ద లెక్క చూచుకొన గోరిన యొక రాజును పోలియున్నది. | **23** | ***Therefore is the kingdom of heaven likened unto a certain king, which would take account of his servants.*** |
| అతడు లెక్కజూచుకొన మొదలు పెట్టినప్పుడు అతనికి పదివేల తలాంతులు అప్పు వున్న యొకడతని యొద్దకు తేబడెను. | **24** | ***And when he had begun to reckon, one was brought unto him, which owed him ten thousand talents.*** |
| అప్పుతీర్చుటకు వాని యొద్ద ఏమియు లేనందున, వాని యజమానుడు వానిని, వాని భార్యను, పిల్లలను వానికి కలిగిన యావత్తును అమ్మి అప్పు తీర్చవలెనని ఆజ్ఞాపించెను. | **25** | ***But forasmuch as he had not to pay, his lord commanded him to be sold, and his wife, and children, and all that he had, and payment to be made.*** **2nd Kings 4:1, Nehem 5:8** |
| కాబట్టి ఆ దాసుడు అతని యెదుట సాగిలపడి, మ్రొక్కి, నా యెడల ఓర్చుకొనుము, నీకు అంతయు చెల్లింతునని చెప్పగా, | **26** | ***The servant therefore fell down, and worshipped him, saying, Lord, have patience with me, and I will pay thee all.*** |
| ఆ దాసుని యజమానుడు ఆ దాసునిపై కనికరపడి, వానిని విడిచిపెట్టి వాని అప్పు క్షమించెను. | **27** | ***Then the lord of that servant was moved with compassion, and loosed him, and forgave him the debt.*** |
| అయితే ఆ దాసుడు బయటకు వెళ్ళి తనకు నూరు దేనారములు అచ్చియున్న తన తోడి దాసుని చూచి, వాని గొంతు పట్టుకొని నీవు అచ్చి యున్నది చెల్లింపుమనెను. | **28** | ***But the same servant went out, and found one of his fellowservants, which owed him an hundred pence: and he laid hands on him, and took him by the throat, saying, Pay me that thou owest.*** |
| అందుకతని తోడి దాసుడు సాగిలపడి, నా యెడల ఓర్చుకొనుము. నీకు చెల్లించెదనని వేడుకొనెను గాని | **29** | ***And his fellowservant fell down at his feet, and besought him, saying, Have patience with me, and I will pay thee all.*** |
| వాడు ఒప్పుకొనక అచ్చియున్నది చెల్లించు వరకు వానిని చెరసాలలో వేయించెను. | **30** | ***And he would not: but went and cast him into prison, till he should pay the debt.*** |
| కాగా వాని తోటి దాసులు జరిగినది చూచి, మిక్కిలి దుఃఖపడి, వచ్చి, జరిగినదంతయు తమ యజమానునికి వివరముగా చెప్పగా, | **31** | ***So when his fellowservants saw what was done, they were very sorry, and came and told unto their lord all that was done.*** |

| | | |
|---|---|---|
| ఆ యజమానుడు వానిని పిలిపించి, "చెడ్డ దాసుడా, నీవు నన్ను వేడుకొంటివి గనుక నీ అప్పంతయును నేను క్షమించితిని. | 32 | ***Then his lord, after that he had called him, said unto him, O thou wicked servant, I forgave thee all that debt, because thou desiredst me:*** |
| నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోటి దాసుని కరుణింప వలసి యుండెను గదా" అని వానితో చెప్పెను. | 33 | ***Shouldest not thou also have had compassion on thy fellowservant, even as I had pity on thee?*** **Prov 11:17, Matt 5:7, 6:14** |
| అందుచేత యజమానుడు కోపపడి తనకు అచ్చియున్న దంతయు చెల్లించువరకు హింసించువారికి అతని అప్పగించెను. | 34 | ***And his lord was wroth, and delivered him to the tormentors, till he should pay all that was due unto him.*** |
| మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమించని యెడల నా పరలోకపు తండ్రియుమీయెడల ఆ ప్రకారమే చేయును". అనిచెప్పెను | 35 | ***So likewise shall my heavenly Father do also unto you, if ye from your hearts forgive not every one his brother their trespasses.*** **Mark 11:26, James 2:13** |